భారతీయ రిజర్వు బ్యాంకు

RESERVE BANK OF INDIA

www.rbi.org.in

నవంబర్ 22, 2017

**<u>పూణేలోని రుపీ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ (Rupee Cooperative Bank Ltd.) కు ఆర్.బీ.ఐ జారీ చేసిన ఆదేశాల పొడిగింపు</u>**

భారతీయ రిజర్వు బ్యాంక్, పూణేలోని రుపీ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ (Rupee Cooperative Bank Ltd.) కు జారీ చేసిన ఆదేశాలను (vide directive DCBR.CO.AID/D-21/12.22.218/2017-18 తేదీ నవంబర్ 17, 2017) మరి కొంతకాలం నవంబర్ 22, 2017 తేదీ నుండి మే 31, 2018 తేదీ వరకు సమీక్షకు లోబడి పొడిగించింది. ఈ ఆదేశాలను మొదటగా ఫిబ్రవరి 22, 2013 వ తేదీ నుండి ఆగష్టు 21, 2013 తేదీ వరకు విధించడం జరిగింది, ఆ తరువాత ఒక తూరుకు ఆరు నెలల చొప్పున ఎనిమిది మార్లు మరియు తూరుకు మూడు నెలల చొప్పున ముమ్మారు ఈ ఆదేశాలను పొడిగించడం జరిగింది. చివరి పొడిగింపు గడువు మూడు నెలలు, ఆగష్టు 22, 2017 తేదీ నుండి నవంబర్ 21, 2017 వరకు ఉంది.

రిజర్వ్ బ్యాంకుకు బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 సెక్షన్ 35 A, సబ్-సెక్షన్ (1), రెడ్ విత్ సెక్షన్ 56 నిబంధనల ప్రకారం సంక్రమించిన అధికారాలతో, ఈ ఆదేశాలు విధించబడ్డాయి. ఆదేశాల నకలును ఆసక్తి గల ప్రజల పరిశీలనార్థం బ్యాంకు పరిసరాలలో ఉంచడం జరుగుతుంది.

రిజర్వు బ్యాంకు చే జారీ చేయబడిన ఆదేశాలను, బ్యాంకు యొక్క బ్యాంకింగ్ లైసెన్స్ ను రిజర్వ్ బ్యాంక్ రద్దు చేసిందనిగా భావించరాదు. బ్యాంకు తన బ్యాంకింగ్ బిజినెస్ ను నిబంధనలతో, వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడెంతవరకు నిర్వహిస్తుంది. పరిస్థితులను బట్టి రిజర్వు బాంక్ తమ ఆదేశాలలో మార్పు చేసే అవకాశాన్ని పరిశీలించవచ్చును.

అజిత్ ప్రసాద్

ప్రెస్ రిలీజ్: 2017-2018/1410

అసిస్టెంట్ అడ్వైజరు